క్లుప్తంగా

పాఠశాలకు వితరణ



కుర్చీలు, మైక్ అందజేస్తున్న స్థానిక నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడ జెడ్పీ ఉన్నత పాఠశాలకు స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు బెండు రామారావు 20 కుర్చీలు, సాధు అసిరి నాయుడు వైర్‌లెస్ మైక్‌లను శుక్రవారం వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామ్మోహన్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతో పాఠశాల మరింత ప్రగతి సాధిస్తుందని చెప్పారు.

తహసీల్దార్ కార్యాలయానికి వితరణ



తహశీల్దార్‌కు సామగ్రి అందజేస్తున్న పరిశ్రమ ప్రతినిధి

రణస్థలం: రణస్థలం తహసీల్దార్ కార్యాలయానికి అరబిందో ఫార్మా గ్రూప్ ఆఫ్ కంపెనీ అక్సిస్ క్లినిక్ లిమిటెడ్ తరఫున రూ. 10 లక్షలు విలువైన పలు రకాల వస్తువులు వితరణగా అందజేశారు. శ్రేయాస్ పరిశ్రమ ప్రతినిధి పి.గోపాలకృష్ణా రెడ్డి, అరబిందో హెచ్‌ఆర్, అడ్మిన్ జీఎం కె.కమలాకర్ రెడ్డి చేతుల మీదుగా తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్‌కు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ ప్రతినిధులు మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా కంప్యూటర్లు, ఆర్వో వాటర్ మిషన్, ఇన్వర్టర్, ఫర్నిచర్ తదితర వస్తువులు అందజేశామన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రజాసంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. కేశవరావుపేటలో శుక్రవారం పల్లె పల్లెకు ఎంపీపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల ప్రభుత్వ పాలనలో గ్రామంలోని స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.5.62 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు సనపల నారాయణరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు మురళీధర్‌బాబా, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు బొడ్డేపల్లి సుధాకర్, జేసీఎస్ ఇన్‌చార్జి మూగి శ్రీరాములు, సర్పంచ్ పైడి భాస్కరరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు కొత్తకోట సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు కృషి



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లాలో జలవనరులు గుర్తించి తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రౌండ్ వాటర్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. భూమిలో నీటి నిల్వపై ఆరాతీశారు. సమావేశంలో జిల్లా భూగర్భ జల శాఖధికారి బి.రమణమూర్తి, కేంద్ర భూగర్భ జల శాస్త్రవేత్త జి.రవికుమార్, సీనియర్ శాస్త్రవేత్త జి.రవికుమార్, డీఎఫ్ఓ నిషాకుమారి, డీటీ గ్రౌండ్ వాటర్ బి.రమణమూర్తి, ఏడీడీ లక్ష్మణరావు, జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్, డ్వామా పీడీ చిట్టి రాజు, ఇరిగేషన్ ఎస్ఈ సుధాకర్, సీపీఓ ప్రసన్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా రాజరాజేశ్వరీదేవి



శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని గుడివీధిలో ఉమారుద్రకోటేశ్వరస్వామి దేవాలయంలో ఆషాఢ మాసం సందర్భంగా రాజరాజేశ్వరీ దేవిని శాకంబరిగా అలంకరించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామూర్తి, చంద్రశేఖరశర్మల ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించి పూజలు చేశారు.

ప్రజల చెంతకే పాలన



గార: మాట్లాడుతున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

- పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాల అమలుకే 'జగనన్న సురక్ష'
- మంత్రి ధర్మాన ప్రసాదరావు, ఎమ్మెల్యే గొర్లె కిరణ్

గార: సంక్షేమ పథకాలను నిరాటకంగా కొనసాగించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శుక్రవారం గార మండలం కె.మత్స్యలేశం సచివాలయ పరిధిలో ఎంపీపీ గొండు రఘురామ్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హత కలిగిన ఏ ఒక్కరూ పథకం వర్తించలేదన్న సమస్య ఉండకూడదన్నారు. 11 రకాల ప్రభుత్వ సేవలను సైతం ఉచితంగా అందజేస్తున్నామని చెప్పారు. నాలుగేళ్లలో పాలన గ్రామ ప్రజలకు చేరువగా పరిపాలన తీసుకువచ్చామని, ఈ మార్పులను ప్రజలు గమనించాలన్నారు. రైతులు, మత్స్యకారుల కోసం ఆర్బీకేలు ఏర్పాటు చేశామని తెలిపారు. కె.మత్స్యలేశంలో రూ.16 లక్షలతో రోడ్లు, వాడపాలెం వద్ద రూ.40 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేశామన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణమూర్తి, సర్పంచ్ బి.లలిత, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, పార్టీ కన్వీనర్ పీస శ్రీహరిరావు, కెప్టెన్ ఎర్రన్న, బి.ఎర్రన్న, మైలపల్లి చంద్రామతి, మైలపల్లి జగదీశ్వరరావు, పీస గోపి, మీనాక్షి రామచంద్రరావు, తమ్మిన అప్పలరాజు, బత్తుల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం: సమస్యల పరిష్కారానికి ప్రజల వద్దకే గ్రామ సచివాలయం ద్వారా పరిపాలన అందిస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం మండలం దేరసాం సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11 సేవలు సత్వరమే అందించేందుకు గ్రామ సచివాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల చుట్టూ తిరిగినా పనులు జరిగేవి కావని గుర్తు చేశారు. జగనన్న ప్రభుత్వంలో ప్రజల ముంగిటకే పథకాలు, ధ్రువీకరణ గుర్తింపు పత్రాలు వస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష ప్రత్యేకాధికారి ఎం.సుమబాల, తహసీల్దార్ సనపల కిరణ్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి బీహెచ్ దుర్గారావు, ఎంపీడీఓ ఆర్.వి.రమణమూర్తి, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు మహంతి పెదరామినాయుడు, చిల్లా వెంకటరెడ్డి, మైలపల్లి కామరాజు, దేరసాం సర్పంచ్ మీసాల రామారావు, గ్రామ నాయకులు దన్నాన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. దేవరవలస, మెట్టవలస గ్రామ సచివాలయల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి బి.వి.ప్రసాదరావు, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు, ఎంపీడీఓ నిశ్చల, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యులు కాయల రమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ డైరెక్టర్ తిరుమరెడ్డి గౌరీశంకరావు, సర్పంచులు ఖామొజుల సీతారాం, తిరుమరెడ్డి వెంకటరావు, ఎంపీటీసీ సభ్యురాలు తిరుమరెడ్డి విజయలక్ష్మి, లక్ష్మణరావు, బెవర జగన్నాధం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, నాయకులు డకర కృష్ణ, డకర రామకృష్ణ, ధారబోయిన ధర్మరాజ్, డకర సన్యాసినాయుడు, డకర సురేష్‌కుమార్, డీటీ టీఎస్ నిర్మల, బగాది బాగ్యలక్ష్మి, ఏపీఎం రెడ్డి రామకృష్ణంనాయుడు, ఏపీఓ చోళ్ల సత్యనారాయణ, డకర శివకుమార్ పాల్గొన్నారు.



రణస్థలం: దేరసాంలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



జి.సిగడాం: దేవరవలసలో ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



గెడ్డకంచరాంలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

- గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

జి.సిగడాం: గ్రామ స్థాయిలో సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారం చేయడమే గడప గడపకు మన ప్రభుత్వం లక్ష్యమని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గెడ్డకంచరాం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంనిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరించారు. సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా పారదర్శకంగా పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని చెప్పారు. అనంతరం స్థానికులు పలు సమస్యలు విన్నవించారు. కుళాయిలు ఏర్పాటు చేయాలని, గ్రామం మధ్యలో ఉన్న పాడుబడిన బావిని పూడ్చి వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మీసాల సత్యవతి, మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు పరశరాపు మంగమ్మ, డీసీఎంఎస్ డైరెక్టర్ నక్క ప్రసాదరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మక్క వెంకటిసాయి, పీఏసీఎస్ చైర్మన్ ఏర్నేన ప్రకాశరావు, మామిడి లావణ్య, నక్క జగ్గారావు, వట్టి బసవరాజు, కంచుసూరమ్మ, కాయల పార్వతి, సూరాడ అప్పన్న, పేడాడ శ్రీరామమూర్తి, తొత్తడి రామారావు, చిత్తిరి మోహన్, బొల్లా జనార్దనరావు, వాన వెంకటరమణ, బూటు అప్పారావు, మీసాల కన్నారావు, చందక సతీస్, పెద్ది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సంక్షేమానికి కొత్త చట్టాలు



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డు జిల్లా జడ్జి జగన్నాథరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: వినియోగదారుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టాలపై అవగాహన పెంచుకోవాలని రిటైర్డు జిల్లా జడ్జి పప్పల జగన్నాథరావు అన్నారు. శుక్రవారం పీఎస్ కాలనీలోని నారాయణ తిరుమల దేవస్థానం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త చట్టం రాకతో వివియోగదారుల రక్షణ మరింత సులువు కానుందని చెప్పారు. కార్యక్రమంలో కె.పోలినాయుడు, మెట్ట అన్నాజీభట్లు, వీఎస్ఎస్ శ్యాం, బి.అర్జునరావు, ఎ.సత్యనారాయణ, పి.దుర్గాప్రసాద్, ఎంఎఎన్ భట్లు, కె.తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల కాలుష్య నియంత్రణపై ఒప్పందం



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ప్రతినిధులు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లకు చెందిన శ్రీవేంకటేశ్వరా ఇంజినీరింగ్ కాలేజ్, అప్నా భూమి (ఈ-వేస్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్) వ్యర్థాలు కాలుష్య నియంత్రణపై ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ మేరకు శుక్రవారం అప్నా భూమి సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ బి.ఎస్.ప్రకాశరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సి.వి.రమణమూర్తి నాయుడు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో వృథాగా పడి ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువులు వీలైనంత వరకు వినియోగంలోకి తీసుకురావటం, ఉపయోగపడని వస్తువులు రీసైక్లింగ్ చేయటం లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ బుడుమూరు శ్రీరామ్మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ వి.రామ్మోహన్ పాల్గొన్నారు.

రాయితీపై పశుగ్రాస విత్తనాలు



తాళ్లవలసలో విత్తనాలు పంపిణీ చేస్తున్న తిరుపతిరావు

లావేరు: పాడి రైతులకు రాయితీపై పశుగ్రాస విత్తనాలు అందజేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల ప్రధాన కార్యదర్శి దేశెట్టి తిరుపతిరావు అన్నారు. తాళ్లవలస రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం పాడి రైతులకు రాయితీపై పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమం కోసం సీఎం జగన్‌మోహన్ రెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ జి.లక్ష్మీకాంతం, సచివాలయం కన్వీనర్ సంచాన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కషాయాలతో తెగుళ్ల నియంత్రణ



శిక్షణ ఇస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

ఎచ్చెర్ల క్యాంపస్: ప్రకృతి వ్యవసాయ సేద్యంలో కషాయాలు వినియోగిస్తే తెగుళ్లను నియంత్రించవచ్చని రిసోర్సు పర్సన్ వెంకటరమణ అన్నారు. కషాయాల తయారీపై శుక్రవారం పూడివలసలో రైతులకు అవగాహన కల్పించారు. నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, అగ్నాస్త్రం కషాయాల తయారు చేసే విధానం వివరించారు. తెగుళ్లను ప్రారంభంలోనే గుర్తిస్తే పురుగు మందులు వినియోగం అవసరం ఉండదన్నారు. కార్యక్రమంలో సిబ్బంది రజని పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

ఘనంగా అయ్యప్ప స్వామి ఆలయ వార్షికోత్సవం



ఆలయ ప్రాంగణంలో అన్నదానం

రణస్థలం: మండల కేంద్రంలోని రావివలస కూడలి వద్ద ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ 5వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గణపతి, సుబ్రహ్మణ్యేశ్వర, విజయదుర్గ, వెంకటేశ్వర, ఉమారామలింగేశ్వర పంచాయతన సమేత పూజలు చేశారు. అనంతరం మూడు వేలమందికి అన్నదానం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త ఆర్.ప్రసాదరావు, పూజారి డి.నారాయణమూర్తి పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



ఎచ్చెర్ల క్యాంపస్: తమ్మినాయుడుపేటలో అసిరితల్లి సమేత లలితా త్రిపుర సుందరి ఆలయం ఐదో వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పసుపు కొమ్ములతో అభిషేకం చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

దేవీ ఆశ్రమంలో ప్రత్యేక పూజలు



అమ్మవారికి పూజలు చేస్తున్న బాలభాస్కరశర్మ

ఎచ్చెర్ల: మండలంలోని కుంచాలకుర్మయ్యపేట దేవీ ఆశ్రమంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పీఠాధిపతి బాలభాస్కరశర్మ అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు అధికసంఖ్యలో హాజరై శ్రీచక్రాలవద్ద కుంకుమ పూజలు నిర్వహించారు.

పోతయ్యవలసలోలెప్రసీ సర్వే

లావేరు: మండలంలోని పోతయ్యవలసలో శుక్రవారం లెప్రసీ సర్వే చేపట్టారు. పెదలింగాలవలస సచివాలయం ఏఎన్ఎం ఎ.సుజాత, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ఎంఎల్‌హెచ్‌పీ స్వర్ణలత, ఆశ కార్యకర్తలు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఆరా తీశారు. సర్వేకు ప్రజలు సహకరించాలని, శరీరంపై ఎక్కడైనా స్పర్శలేని మచ్చలు ఉంటే తెలియజేయాలని కోరారు.

వ్యక్తి అదృశ్యంపై ఫిర్యాదు



సతీష్

శ్రీకాకుళం క్రైమ్ : నగరంలోని గుజరాతీపేట పొందరవీధిలో ఓ వివాహిత తన భర్త కనిపించడం లేదని ఫిర్యాదు చేసినట్లు శ్రీకాకుళం రెండో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ పప్పల శ్రీనివాసరావు తెలిపారు. మారోజి సతీష్ (38) కిమ్స్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మహేంద్ర షోరూమ్‌లో మూడేళ్లుగా సేల్స్‌మేన్‌గా పనిచేస్తున్నాడు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటలకు వెళ్లి రాత్రి 8 గంటలకు వచ్చేవాడు. ఈ నెల 6న యధావిధిగా షోరూమ్‌కు వెళ్లాడు. సాయంత్రం నాలుగు గంటల సమయంలో భార్య మణి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ రావడంతో కంగారు పడి అతను పనిచేసే షోరూంకు వెళ్లింది. ఉదయం 11 గంటలకు సంతకం పెట్టి బయటకు వెళ్లాడని సిబ్బంది చెప్పారు. వెంటనే సతీష్ మిత్రులకు, బంధువులకు వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

విద్యుత్ సమస్యలపై స్పందించాలి

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో విద్యుత్ సరఫరా, క్షేత్రస్థాయి సిబ్బంది పనితీరుపై శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఎనర్జీ అసిస్టెంట్లు బాధ్యతగా పనిచేయాలన్నారు. అసిస్టెంట్ ఇంజినీర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది బాధ్యతగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

'ప్రజాదరణ ఓర్వలేకే కేసులు'

శ్రీకాకుళం అర్బన్: కాంగ్రెస్ పార్టీ యువనేత రాహుల్ గాంధీకి దేశవ్యాప్తంగా వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు బనాయించిందని డీసీసీ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి ధ్వజమెత్తారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ ప్రభుత్వం రాహుల్ గాంధీని ఎంత వ్యతిరేకిస్తే దేశ ప్రజలు అంతగా ఆదరిస్తారనే విషయం గమనించాలని పేర్కొన్నారు.

రక్తదాన శిబిరాల నిర్వాహకులకు సత్కారం



అప్పలనాయుడుకు జ్ఞాపిక అందిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్



తిరుపతిరాజును సత్కరిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్

రణస్థలం/లావేరు: రక్తదాన శిబిరాల నిర్వహణకు కృషి చేసిన రణస్థలంకు చెందిన ఇడదాసుల విధ్యా, ఆరోగ్య సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఇ.తిరుపతిరాజు, పెదలింగాలవలసకు చెందిన వైఎస్సార్ సీపీ ఏఎంసీ మాజీ డైరెక్టర్ లుకలాపు అప్పలనాయుడులకు కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ శుక్రవారం సత్కరించారు. జెడ్పీ సమావేశ మందిరంలో ఇండియన్ రెడ్ క్రాస్ వార్షికోత్సవంలో భాగంగా వీరికి జ్ఞాపికఅందించి సన్మానించారు.

యాంత్రీకరణ సాగు లాభదాయకం



రణస్థలంలో ఫెర్టికమ్ సీడ్ డ్రిల్ యంత్రాన్ని ఉపయోగిస్తున్న రైతులు

రణస్థలం: వరినాట్లు సకాలంలో వేసినపుడే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ డిప్యూటీ మేనేజర్ ఆర్.హరిబాబు అన్నారు. శుక్రవారం డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రణస్థలం, లావేరు మండలాల్లో ఎరువులు, విత్తనం ఒకేసారి వేసే ఫెర్టికమ్ సీడ్ డ్రిల్ యంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారిన వాతావరణ పరిస్థితులలో నేపథ్యంలో తక్కువ నీటితో లాభదాయక దిగుబడులు సాధించాలంటే యాంత్రీకరణతో సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఏరియా మేనేజర్ పి.తవిటినాయుడు, సమన్వయకర్తలు ఆర్.కృష్ణ, ఎం.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

9న ద్విగళావధానం

శ్రీకాకుళం కల్చరల్: ఉపనిషన్మందిరం ఆధ్వర్యంలో ఈ నెల 9న ఉదయం 9 గంటలకు బంకుపల్లి రమేష్ శర్మ నేతృత్వంలో సుసరాపు చంద్రశేఖర శర్మ, రంప సాయికుమార్‌ల ద్విగళావధాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాశ్నకులుగా డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు, బారువ కోమలరావు, మొదలవలస వెంకటరమణ, సనపల నారాయణమూర్తి, పి.శాంతమ్మ, వి.వి.నాగేంద్ర, నిష్టల నర్సింహమూర్తి, మంగిపూడి శ్రీనివాసరావు, పి.వి.ఎస్.సాయి ప్రసాద్ వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

న్యాయవాది మృతికి సంతాపం

శ్రీకాకుళం పాతబస్టాండ్: సీనియర్ న్యాయవాది తర్లాడ మోహనరావు క్రమశిక్షణ కలిగిన న్యాయవాది అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా కోర్టులో శుక్రవారం సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.ఫణికుమార్, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎం.అనురాధ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శారదాంబ, ప్రోటోకాల్ జడ్జి కె.రాణి, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎన్ని సూర్యారావు అధ్యక్షతన అసోసియేషన్ భవనంలో సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి పి.రాము, కార్యదర్శి ఎస్.చిన్నారావు, లైబ్రరీ కార్యదర్శి భవానీ ప్రసాద్, మహిళా న్యాయవాది ప్రతినిధి హరిప్రియ, సీనియర్ న్యాయవాదులు తర్లాడ రాధాకృష్ణ, పి.వి.రమణదయాళ్, శెమల్ల నర్సింహమూర్తి, వాన కృష్ణచంద్, కోత తిరుమలరావు, బగాది రామ్మోహన్, గేదెల వాసుదేవరావు, కూన అన్నంనాయుడు, జల్లు తిరుపతిరావు, మామిడి క్రాంతి, అన్నెపు సత్యనారాయణ, ఎస్.శంకరరావు, ఎన్.విజయ్‌కుమార్, కె.అఖీస్‌నాయుడు, కె.సత్యవాణి, పి.మల్లిబాబు, ఆగూరు ఉమామహేశ్వరరావు, చౌదరి లక్ష్మణరావు పాల్గొన్నారు.